
తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
మంగళవారం 21-5-2024
పేజీలు :8



# రేపు టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పై పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం

### హాజరు కానున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం మే 20 ప్రజా జ్యోతి.:** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం మంగళవారం ఉదయం 10గంటలకు జరగనుంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరవుతారని పేర్కొన్నారు. కావున నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై వారి మద్ధతును తీన్మార్ మల్లన్నకు తెలపాలని దయాకర్ రెడ్డి కోరారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పు- కేటీఆర్

- పట్టం గట్టండి.. గళమెత్తి గర్జిస్తారు..
- విద్యావంతులు నిర్లిప్తంగా ఉంటే సమాజానికి పెను ప్రమాదం
- ఆరు నెలల్లో ఏమి జరిగిందో ఆలోచించండి
- ప్రశ్నించే గొంతుకను ఆశీర్వదించండి
- ఖమ్మం పట్టభద్రుల సమావేశంలో కేటీఆర్, నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పువ్వాడ అజయ్ కుమార్, రాకేష్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి.:** అబద్ధాల కాంగ్రెస్ మోసాలపైన, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపైన గళమెత్తి, కొట్లాడే సత్తా ఉన్న ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ పట్టభద్రుల కు పిలుపునిచ్చారు. రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం ఎస్ బీ ఐ టీ కాలేజ్ లో సోమవారం పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అమెరికాలో లక్షల ఉద్యోగాన్ని వదులుకొని మీలో ఒకడిగా మీ ముందుకు వచ్చిన రాకేష్ రెడ్డి కి సంఘీభావం తెలిపి, సంపూర్ణ మద్దతు తెలపాలని పేర్కొన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి , ప్రజల్ని గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి, ఇచ్చిన హామీలు, హక్కులు సాధించాలంటే గట్టి ప్రతిపక్షం ఉండాలన్నారు. ప్రజాస్వామ్య %శీ% పరిఢవిల్లాలన్నా.. వర్ధిల్లాలన్నా ...విద్యావంతుల గళాన్ని వినిపించాలన్నా రాకేష్ లాంటి రైతు బిడ్డ , వివేకవంతుడు శాసన మండలి లో ఉండాలన్నారు. యువకులు, విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్న తరుణంలో ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పించాలని అన్నారు. మళ్లీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పొరపాటు చేస్తే ఎంతో గోస పడతామని అన్నారు. ఆరు నెలల్లో ఏం జరిగిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు.ప్రభుత్వాన్ని ఎండగట్టాలంటే రాకేష్ రెడ్డికి పట్టం గట్టాలన్నారు. లేకుంటే అభయహస్తం భస్మాసుర హస్తమై కాటేస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకునే వ్యక్తి కావాలా ? రైతు కుటుంబం నుంచి ప్రజా

మిగతా 2లో



## లోక్సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరియు ఎం ఎల్ సి ఉపఎన్నిక ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి:** లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లెక్కింపు విధుల సిబ్బందికి ఈ నెల 29న మొదటి విడత, జూన్ 2 న రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలకునిచే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు కు అవసరమయ్యే సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నేతలు



దేవరుప్పుల మే 11, (ప్రజాజ్యోతి): మండలంలోని రంబోజిగూడెం గ్రామానికి చెందిన 30 మంది బిఆర్ఎస్ నాయకులను దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది అని భావించి

మిగతా 2లో

# ఎమ్మెల్యే రాగమయి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కల్లూరు మే 20 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామ పంచాయతీకి చెందిన మాజీ ఉపసర్పంచ్, ఖమ్మంపాటి లక్ష్మణరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో ఎమ్మెల్యే రాగమయి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురికి పార్టీ జెండాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో అసంపూరిత పనులు పూర్తి చేయండి

**అడిషనల్ కలెక్టర్ సత్య ప్రకాష్....**



**సత్తుపల్లి, మే 20:( ప్రజా జ్యోతి) ఆర్. సి.:** మండలంలో పరిధి లోని కిష్టారం,రేజర్ల గ్రామ పంచాయితి లో గల అమ్మ ఆదర్శ పాఠశాలలను సోమవారం అదనపు కలెక్టర్ సత్య ప్రకాష్ పరిశీలించారు. పాఠశాలల్లోని పెండింగ్ పనులన్నీ మే నెల చివరి వరకు పూర్తి చేయాలని, విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ రాములు, ఎంపీ ఓ కృష్ణ, ఆర్.అండ్.బి ఏ.ఈ నాగేశ్వరావు తదితరులున్నారు.

# రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు.

**ఏవో, కె. ఉమామహేశ్వర్ రెడ్డి. కారేపల్లి, మే 20, ప్రజా జ్యోతి:** వ్యవసాయ శాఖ ద్వారా 60 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని సింగరేణి మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి సొసైటీ నందు ఎనిమిది వందల బ్యాగులు అనగా 28 టన్నుల జిలుగులు అందుబాటులో ఉన్నాయి, వరి మిరప రైతులు దుక్కిలో ముందుగా పచ్చిరొట్టను ఎరువుగా పెంచి వాటిని భూమిలో కలియ దున్నటంవలన భూసారం పెరుగుతుందని, తద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మండల రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో హనుమంతురావు, సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం కార్పొరేషన్ మే 20 ప్రజా జ్యోతి. :** ఇంకొక 20 రోజుల్లో వర్షాకాలం వస్తున్నందున కాలువలన్నీ క్లీన్ చేయాలని . ఎక్కడెక్కడ కాలువలు పూడుక పోయినవో లిస్టు ప్రిపేర్ చేసి తమకు ఇవ్వాలని, ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ తో మరియు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ తో మీటింగ్లో ఎస్సైలకి చెప్పారు. ప్రతి ఎస్ఐ వారి డివిజన్లో ఎక్కడైతే వాటర్ ఆగుతున్నాయో వారి డివిజన్ వారిగా లిస్టు ప్రిపేర్ చేయాలని వారు చెప్పారు. ఎక్కడైతే కాలువల్లో చెత్త ఎక్కువ గా పేరుక పోయి వాటర్ ఆగుతున్నాయి అనేది గుర్తించి వాటిని గ్యాంగ్ వర్క్ పెట్టి క్లీన్ చేసే ప్రదేశాలు ఏమిటి మిషనరీ తో క్లీన్ చేసే ప్రదేశాలు ఏమి అనేది గుర్తించి డివిజన్ వారిగా కమిషనర్ కి ఇవ్వాలని %ూ×% ఆదేశించారు ., డివిజన్లో పూడుకపోయినటువంటి మెయిన్ కాలువలు అన్నిటిని గ్యాంగ్ వర్క్ పెట్టి శుభ్రపరచాలన్నారు. గ్యాంగ్ వర్క్స్ తో కానీ ఎడల మిషనరీ తో శుభ్రపరచాలని వారు సూచించారు . కాలువల్లో ఎవరైతే చెత్త వేస్తున్నారు వారికి గుర్తించి వారికి జరిమానా వేయాలని ఎస్ఐలకి ఆదేశించారు. ప్రతి ఎస్సై రోజుకి కాలువల్లో చెత్త వేసిన ప్రదేశాల్లో ఇంటి యజమానులకు ఎన్ని ఫైన్ లు వేశారు అనేది కమిషనర్ స్వయంగా పరిశీలిస్తానని అన్నారు. రోడ్డెమ్మటి పెట్టిన కొబ్బరి బోండాలు షాపులు వాళ్ళు ముంజకాయల వాళ్లు కాలువల్లో ఆ చెత్త వేసినా ఎడల వారికి ఫైన్ భారీగా విధించాలని అన్నారు. అంతే ఖాళీ గా చెత్త పేరుకుపోయినటువంటి ప్లాట్ ఓనర్స్ అందరికీ శుభ్రపరచాలని నోటీసులు ఇవ్వాలని అన్నారు. శుభ్రపరచనా యెడల వారిపై చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం వస్తున్నందున ముందుగానే గ్యాంబూజా ఫిష్ ని మరియు ఆయిల్ బాల్స్ ని సమకూర్చుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ కి సూచించారు. ఈ మీటింగ్ లో అసిస్టెంట్ కమిషనర్ సంపత్ మరియు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**౨-వేడుకలకు హాజరైన టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**




**ఖమ్మం, మే 20 ప్రజా జ్యోతి. :** ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు హాజరయ్యారు. రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్ట్ మిత్రులకు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సొంత ఖర్చులతో ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు చక్కటి పూల మొక్కలు, కనీస వసతులు ఏర్పాటుచేసి గుర్తుండి పోయేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేసిన అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబును, ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ సీనియర్ నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కామర్తి నరేందర్, మూల జీవన్ రెడ్డి, తోట గణేష్, మందుల వెంకటేశ్వర్లు, పప్పుల వేణుగోపాల్, ఆంతోటి శ్రీనివాస్, రోసిరెడ్డి, యాదగిరి, నల్లమోతు శ్రీనివాస్, మురళి,ఉత్కంఠం శ్రీనివాస్, మహేష్, పాశం వెంకటేశ్వర్లు, వీడియో జర్నలిస్ట్ రవి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, రామారావు, యోనా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీల పక్షపాతి బిజెపిని నిరోధించాలి.

**గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగ ఎర్రయ్య**

**ఏన్కూరు. ప్రజాజ్యోతి మే 20:** కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ దేశ ఆర్థిక అభివృద్ధి కి ఆటంకంగా మారిన బీజేపీని ఓడించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య అన్నారు. సోమవారం లచ్చగూడెం గ్రామంలో యుసిసిఆర్ఐ (ఎంఎల్ )ఉమ్మడి జిల్లా పార్టీ ఎన్నికల సమీక్ష సమావేశం కల్తీ రామచంద్రయ్య అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎర్రయ్య పాల్గొని మాట్లాడారు. విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి వ్యవసాయక విప్లవం ద్వారానే సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రజా యుద్ధ పంథాలో



ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలని కోరారు..ఎన్నో సాహిత్యాలు,సైద్ధాంతిక పరమైన విషయాలు అందించిన గొప్ప సిద్ధాంతకర్త దేవులపల్లి వెంకటేశ్వరావు సూచించిన మార్గంలో ప్రయాణించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పోలే బోయిన ముత్తయ్య, షేక్ సౌంద్ మియా,, జక్కం శ్రీను, డీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి కల్తీ లేనిన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం

**తిరుమలాయపాలెం, మే 20, ప్రజా జ్యోతి :** నేడు ఖమ్మం రూరల్ పరిధిలో టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పై పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం మంగళవారం ఉదయం 9.30 గంటలకు జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరవుతారు కావున ఈ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మిత్రపక్ష నాయకులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ తెలిపారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు శాంతమైన వాతావరణంలో నిర్వహించాలి జిల్లా రెవెన్యూ అధికారిని ఎం రాజేశ్వరి



ఖమ్మం ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి. : ల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి అన్నారు. సోమవారం జిల్లా రెవిన్యూ అధికారిణి నూతన కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మొత్తం 42 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 10352 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 4632 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రవిబాబు, ఉప జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. సైదులు, డీఈ టిజి ఎన్పిడిసిఎల్ బాబూరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరియు ఎం ఎల్ సి ఉపఎన్నిక ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



వద్ద తహశీల్దార్లను బాధ్యులుగా పెట్టాలన్నారు. లెక్కింపు పిదప ఇవిఎం యంత్రాలను గోడౌన్ కు తరలింపుకు డిజిటి వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ రూం ఫర్నిచర్, మీడియా సెంటర్ షామియాన, ఫర్నీచర్ ఏర్పాట్లు చేయాలన్నారు. క్లోక్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ మధ్యాహ్నం 12.30 గంటల లోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇవిఎం క్యారీయింగ్ స్టాఫ్ నియామకం చేయాలన్నారు. ఇవిఎం ల తరలింపుకు హమాలీల ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిమిత్తం 40 లోకేషన్లలో 115 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. 40 లోకేషన్లలో వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. కావాల్సిన పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ నియామకం చేసినట్లు, రూట్ మ్యాపులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21 న మొదటి విడత, 26న రెండో విడత శిక్షణ కార్యక్రమాల ఏర్పాట్లు చేయాలన్నారు. శిక్షణ లో జంబో బాక్స్, గోద్రెజ్ బాక్స్ సీలింగ్, ఫారాల పూరణపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. బ్యాలెట్ బాక్సుల మరమ్మతులు పూర్తి చేశామన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. అధికారులు నియమ నిబంధనలను పాటిస్తూ, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా జీరో ఎర్రర్ తో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్డీవో అఫ్రీన్ సిద్దిఖీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిపిఓ హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తాతా మధు తీరుతోనే వైరాలో పార్టీ ఓటమి.

కారేపల్లి, మే 20, ప్రజా జ్యోతి : తాత మధు వైఖరితోనే వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైందని మాజీ దిశకమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రులు ఆరోపించారు. సోమవారం కారేపల్లిలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పై వస్తున్న ఆరోపణలో నిజం లేదన్నారు. నిరంతరం పార్టీ కోసం పనిచేసే వ్యక్తి మదన్ లాల్ మాత్రమే అన్నారు. మదన్ లాల్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాల్, భూక్యా కోటేశ్వరరావు, దారావత్ వికాస్, భూక్యా మధు, గంగరబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ వాసికి బంగారు పతకం.



మారు మూల గ్రామానికి చెందిన చెట్టు పోగు.. సింహాద్రి తన ఊరు ను యావత్ భారతదేశానికి పరిచయం చేశాడు ఖమ్మం జిల్లా చింతకాని మండలం , కు చెందిన చెట్టు పోగు సింహాద్రి కు జాతీయ స్థాయిలో నిర్వహించిన పరుగు పందెంలో %ఖఎశీజవ% 19 , 1600 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం దక్కింది , చెట్టు పోగు వీరబాబు దేవమణి దంపతుల కుమారుడు సింహాద్రి పదో తరగతి వరకు గవర్నమెంట్ పాఠశాల లో చదివాడు ఇంటర్ నాగలవంచ గవర్నమెంట్ కళాశాల లో చదివాడు ఇటీవల కాలం లో వరంగల్ లో అగ్నివీర్ డిఫెన్స్ అకాడమీ లో ఆర్మీ కి శిక్షణ పొందుతూ ఈ తరుణంలో ఢిల్లీ లో నిర్వహించిన ఫిట్ ఇండియా ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తన అకాడమీ, కోచ్ ద్వారా తెలుసుకొని ఢిల్లీ కి వెళ్లి పోటీలో పాల్గొన్నాడు మే 18 నుండి 21 వరకు ఢిల్లీలో లో పోటీలు జరిగాయి దేశం లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన యువకుల తో పోటీ పడి తన ప్రతిభ తో మొదటి స్థానం లో నిలిచిన చెట్టు పోగు సింహాద్రి జాతీయ స్థాయి లో పరుగు పందెం లో మొదటి స్థానం సాధించినందుకు అంతర్జాతీయ పరుగుపందెంలో ను జూన్ 20 నుండి 25 జరుగుతున్న అంతర్జతీయ స్థాయిలో సెలె

# జాతీయ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలి కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్

ఖమ్మం ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి: జాతీయ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ అన్నారు. సోమవారం ఢిల్లీ నుండి తెలంగాణ జిల్లాల ఉన్నతాధికారులు, కలెక్టర్లతో పురోగతిలో ఉన్న జాతీయ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ లో చేపడుతున్న జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. విజయవాడ నుండి కాజీపేట వరకు 3వ రైల్వే లైన్ ఏర్పాటు పనులు నిలిచిన చోట సమస్యలు పరిష్కరించాలన్నారు. ఖమ్మం నగరం నర్తకి థియేటర్, మధ్య గేట్, బురహాన్ పురం, మల్లెమడుగు వద్ద రహదారి రిలోకేషన్ పనులు చేయాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ స్టేజ్-2 భూసేకరణ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీచేయాలన్నారు. నాగ్ పూర్, అమరావతి జాతీయ రహదారి కి జెఎంఎస్ సర్వే చేపట్టి పూర్తి చేయాలన్నారు. జులై మాసాంతానికి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మీనన్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

